# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ సోమవారం, 20 - అక్టోబర్ 2025 సంపుటి : 16 సంచిక : 81 పేజీలు 08 వెల : 6/-


## ఇందిరా మహిళా డైయిరీనా చిరకాల వాంఛ

- పాల ఉత్పత్తులతో 1000 కోట్ల ఆర్థిక లక్ష్యం
- పథకం అమలుతో పదేళ్ల నా కల నెరవేరింది
- పాల ఉత్పత్తులతో సంవత్సరానికి 1000 కోట్లు మధిర నియోజకవర్గం మహిళలు సంపాదించేలా చర్యలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

పాల ఉత్పత్తుల ద్వారా మధిర నియోజకవర్గం మహిళా సంఘాల సభ్యులు భారత దేశానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గ ఇందిరా మహిళ డైయిరీ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమాన్ని బోనకల్ లోని శ్రీ షిరిడీ సాయి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఇందిరా మహిళా డైయిరీ తన చిరకాల వాంఛ అని, ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలో మధిర నియోజకవర్గంలోని 52,000 మహిళా సంఘాల సభ్యులకు రెండు గేదలు కొని వ్వాలని ఆరోజు భావించానన్నారు. అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన జరగడం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పదేళ్లపాటు ఈ పథకాన్ని పట్టించుకోకపోవడంతో అమలు చేయలేకపోయామన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పాటు వారు సమాజంలో పోటీపడి బతకాలని ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడంతో తన చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు. ప్రతి మహిళకు రెండు గేదెలను ఇవ్వడంతో పాటు వాటిని కాపాడడానికి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, గేదెలు ఉండటం కోసం కొట్టాలు మంజూరు చేయడంతో పాటు, సోలార్ ను కూడా మంజూరు చేస్తామన్నారు. రోజువారి కూలీలకు పనులకు వెళ్లే మహిళలు తాము గేదలు తీసుకుంటే వాటిని ఎవరు చూస్తారు గడ్డి ఎవరు వేస్తారు, దాన ఎవరు వేస్తారు అన్న

మిగతా 6లో..

## దీపావళి శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోజిలాషులకు

"టైమ్స్ ఆఫ్ వార్త " దీపావళి శుభాకాంక్షలు


**సెలవు**

దీపావళి సందర్భంగా 'టైమ్స్ ఆఫ్ వార్త' కార్యాలయానికి సోమవారం సెలవు.

మంగళవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం

ఎడిటర్ : మంఖాల దాసు

## బీసీ బంద్ వెనుక
# రాజకీయ బందీలు?



- రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బీసీ ధర్నాలు.. బంద్ లు కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్, వామపక్షాలు,కుల సంఘాల అస్తిత్వం కోసమా?
- హైకోర్టు, సుప్రీంకోర్టు, రాష్ట్రపతి పైనా లేక ప్రభుత్వ లోపభూయిష్ట చట్టాలు.. నిర్ణయాలపై బిసీల బంధులా?
- రిజర్వేషన్లు సాంప్రదాయంగా కాకుండా ఆర్థిక సామాజిక విశ్లేషణ,చట్టపర ఆధారలతో ఉండాలన్న కోర్టులు?
- రాజకీయ హక్కుల పేరుతో బీసీల హక్కులను తారుమారు చేసే ప్రభుత్వాలు ఆడుతున్న రాజకీయక్రీడ పైనా ?
- రాష్ట్రవ్యాప్తంగా బీసీల ప్రజాగ్రహం, తామిచ్చిన రిజర్వేషన్లు తారు మారయ్యాయని బందుకు పిలుపా? అగ్రవర్ణాలు ఆడిచ్చే నాటకంలో భాగమా?

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% (అందులో 10 శాతం ముస్లింలకు) రిజర్వేషన్లు ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా బీసీల మనసును దోచుకున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ యంత్రాంగం చేసిన పొరపాట్లపై హైకోర్టు, సుప్రీంకోర్టు లు వెలువరించిన తీర్పులతో గంపెడు ఆశతో, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం,నామినేషన్ల ముందు బ్రేకులు పడ్డాయి. ఏ అన్యోన్య పరిణామాలతో, బీసీ రిజర్వేషన్ల (42 శాతం అందులో 10 శాతం ముస్లింలు) 15 శాతం ఎస్సీలు,10 శాతం ఎస్టీ లు,10 శాతం ఓబీసీ లు)ల కోసం చట్టపరంగా పోరాడుతున్నాం అంటూనే,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల ను రాష్ట్ర బంద్ ఆందోళన రూపంలో మలుచు కోవలని చూడడంతో ప్రతిపక్ష పార్టీలైన, బిజెపి, బిఆర్ఎస్, వామపక్షాలైన సిపిఐఎం, సిపిఐ, బీసీ కుల సంఘాల నాయకులు కాంగ్రెస్ పాటిస్తున్న రాష్ట్రవ్యాప్త బీసీ బందులో పాల్గొని రోడ్లెక్కి, మరి బీసీ రిజర్వేషన్లను ఆపేదెవరు అన్న మిలియన్ డాలర్ల ప్రశ్నకు దారేది అని బీసీ ఇజం వాపోఅవుతుంది. ఇలా ఉండగా కొన్ని దశాబ్దాల తరబడి బీసీ రిజర్వేషన్ కోసం పోరాడుతున్న రాజకీయ పార్టీలు వారు చేపట్టిన రాష్ట్ర బంద్, ధర్నాలు కోర్టుల పైన లేక, కొట్టుకో మాట మార్చే రాజకీయ పార్టీలపైన అన్న విషయంపై అమాయక బీసీలు నేతలు చెప్పే మాటలు నమ్ముతున్నారే తప్ప అందులోనీ అసలు వాస్తవాన్ని తెలుసుకోవడంలో విఫలమవుతున్నారు. అంతేగాక రాజకీయ హక్కుల పేరుతో బీసీల హక్కులే మాయమవుతాయా అన్న మీమాంసలో కొట్టి మీట్ ఆడుతున్నాయి. ఉన్నత న్యాయస్థానాలు రాజ్యాంగపరంగా బీసీ రిజర్వేషన్ల అమలుపై కొన్ని నిర్దిష్టమైన సూచనలను చేసి అందుకు అనుగుణంగా ఎన్నికలు జరిపించుకోమని ఆదేశించిన విషయం తెలిసిందే.

మిగతా 6లో..

### మా ప్రభుత్వం రాగానే
## ధరణి చట్టాన్ని తొలగించాం



సిఎం రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భూమి మీద ఆధిపత్యం కోసం గతంలో యుద్ధాలు జరిగాయని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సర్వేలో తప్పులు చేస్తే ప్రజలు మీ మీద తిరగబడే అవకాశం ఉందని అన్నారు. లైసెన్స్ సర్వేయర్లుగా శిక్షణ పొందిన అభ్యర్థులకు లైసెన్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శిల్పకళావేదికలో సిఎం మీడియాతో మాట్లాడుతూ.. కన్నతల్లి పై ఉన్న మమకారాన్నే తెలంగాణ ప్రజలు భూమిపై చూపించారని, గత ప్రభుత్వం తెచ్చిన ధరణి చట్టం.. కొంతమంది దొరలకు చుట్టంగా మారిందని విమర్శించారు. ధరణి చట్టాన్ని అడ్డుపెట్టుకొని భూమి మీద ఆధిపత్యం చెలాయించాలని చూశారని, తమ గెలుపునకు అనేక కారణాలు ఉండొచ్చు..బిఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణం అని అన్నారు. అధికారంలోకి వస్తే.. ధరణి నుంచి విముక్తి కలిగిస్తామని హామీ ఇచ్చామని, తమ ప్రభుత్వం రాగానే ధరణి చట్టాన్ని తొలగించి భూభారతి తెచ్చామని తెలియజేశారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వలేదని..ఇచ్చినా పరీక్షలు పెట్టలేదని, ఒకవేళ పరీక్షలు పెట్టిన ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో దొరికేవి అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో టిజిపిఎస్సి పునరావాస కేంద్రంగా ఉండేదని, తమ ప్రభుత్వం రాగానే టిజిపిఎస్సిని ప్రక్షాళన చేశామని రేవంత్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే.. కోర్టుల్లో కేసు వేసి ఆపాలని చూశారని మండిపడ్డారు. కోర్టుల్లో పోరాడి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశామని, త్వరలో గ్రూప్- 3,4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామని అన్నారు. దేశ జిడిపిలో తెలంగాణ వాటా ప్రస్తుతం 5 శాతంగా ఉందని, జిడిపిలో తెలంగాణ వాటా త్వరలోనే 10 శాతానికి చేరాలని కోరారు. ఉద్యోగులు కష్టపడితేనే.. ప్రజలు సమస్యలు పరిష్కరిస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్ధశ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోతున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్ధశ పడుతుందని ఆయన అన్నారు. గత మూడు రోజుల్లోనే మూడు వందల మంది నక్సల్స్ లొంగిపోయారని, అందులో తెలుగు వారు ఎక్కువ మంది ఉన్నారని ఆయన ఆదివారం అంబర్‌పేటలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ అన్నారు. పదేళ్ళ క్రితం దేశంలో 125గా ఉన్న నక్సల్స్ ప్రభావిత జిల్లాలు, ఇప్పుడు 11కు తగ్గాయని అన్నారు. అవి కూడా నక్సల్స్ రహిత జిల్లాలుగా మారుతాయని, వాటికీ మహర్ధశ పడుతుందన్నారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి దేశంలో నక్సలిజం పూర్తిగా అంతమొందించాలని కేంద్రం పట్టుదలగా ఉందని ఆయన వివరించారు. 'ఆపరేషన్ కగార్'తో సత్ఫలితాలు వస్తున్నాయని, ఇప్పటికే వందలాది మంది నక్సల్స్ లొంగిపోవడానికి ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. నక్సల్స్ ముందుకు వచ్చి హింసా మార్గాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. హింస ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమీ సాధించలేరనే సందేశం మరోసారి స్పష్టమైందని ఆయన తెలిపారు.

మిగతా 5లో..

TIMES OF VARTHA (20-10-2025)_times of varha main (13-2).qxd 10/20/2025 7:07 AM Page 2

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
20-10-2025


## ఫైర్ డిపార్ట్మెంట్ అప్రమత్తంగా ఉండాలి

**జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి.

జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం,ఫైర్ డిపార్ట్మెంట్ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.ఆదివారం రామాయంపేట మండలంలోని అగ్నిమాపక కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు ఫైర్ స్టేషన్లో, కేంద్రంలో పలు రకాల పరికరాల పనితీరు, వాహనాల ఉపయోగం సిబ్బంది హాజరు పట్టికలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అగ్నిమాపక కేంద్రాల సేవలు హర్షనీయం తెలిపారు.అగ్నిమాపక సిబ్బంది శిక్షణ, పరికరాలు, భవన భద్రతా నియమాలు వంటి అంశాలపై అధికారులకు సూచనలు అందించామన్నారు. ఆపద సమయాల్లో ప్రజలనుంచి వచ్చేటు వంటి ఫిర్యాదులకు వెంటనే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద 'ఇంటి' నిర్మాణానికి 15,000 రూ.ఆర్థిక సాయం

**స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని నిరూపించిన స్నేహితులు**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేటజిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తమతో చిన్ననాటి నుండి చదువుకున్న మిత్రుడు నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటికి ఆర్థిక సహాయం చేసి స్నేహబంధం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.మరియు కష్ట కాలంలో ఒకరికొకరు తోడుగా తెలియజెప్పారు.మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన నిరుపేద షేక్ పాషా కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా తమవంతుగా 2008-09 పదవ తరగతి చిన్ననాటి స్నేహితులు ఆదివారం రూ.15000 రూపాయలను ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసి తమ మిత్రుడికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కష్టసుఖాలను పాలుపంచుకునే బంధం స్నేహ బంధం అన్నారు. తమతో చదువుకున్న వ్యక్తి నిరుపేదరికంలో ఉంటూ ఉండడానికి ఇల్లు లేకపోవడంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా తమ వంతుగా ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సహాయం అందజేసిన వారిలో మిరియాల యాకేష్, గిలకత్తుల మహేష్, పసుపులేటి వెంకన్న, చిటపాక శ్రీను, సందీప్, మహేష్ తదితరులు ఉన్నారు.

## దీపావళి పండుగ సందర్బంగా మహిళా సోదరిమణులకు స్వీట్స్, దీపాంతలు పంపిణి

**ముఖ్య అతిధిగా బండి రమేష్**

**కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,జీవీఆర్.**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

దీపావళి పండుగ సందర్బంగా లక్ష్మిపేట్ చిన్నారావు ఆధ్వర్యంలో మూసాపేట్ డివిజన్ గాంధీ బొమ్మ దగ్గర మహిళా సోదరి మణులకు స్వీట్స్,దీపాంతలు పంపిణి చేసిన కార్య క్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టి పి సి సి ఉపాధ్యక్షులు మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఈ సందర్బంగా వారు మాట్లాడుతు సమాజం కోసం చిన్నారావు తన వంతు పేద ప్రజలకు స్వచ్ఛందంగా పనిచేయడం, పేదలకు అవసరమైన సహాయం చేయడం వంటివి చేస్తున్న ప్రతి చిన్న పని అభినందియం అని అలాగే కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలాగా చూసే బాధ్యత కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఉందన్నారు .ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, తూము రజిని కాంత్, సప్పిడి భాస్కర్,ఎండీ చున్ను పాషా, తూము కొండల్, తూము సంతోష్,జోజమ్మ,పాషా, పాల్గొన్నారు..

## కల్లుగీత అమరుల స్ఫూర్తితో హక్కులకై పోరాటం

**ముఖ్యమంత్రి గారు కల్లు గీత కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలి**

**కేజీకేస్ నాయకులు పులి నర్సయ్య గౌడ్ గుండెబోయిన రవిగౌడ్. బుర్ర శ్రీనివాస్ గౌడ్**

**ఘనంగా కల్లు గీత కార్మిక సంఘం 68 వ ఆవిర్భావ దినోత్సవాలు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణలు**

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు

కల్లుగీత కార్మిక సంఘం 68 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కలుగీత కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ చేయ డం జరిగింది . ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ 68 సంవత్సరాలుగా కల్లుగీత కార్మికుల



హక్కుల కోసం రాజకీయాలకు అతీతంగా నిరంతరం పోరాటం చేసే సంఘం కల్లు గీత కార్మిక సంఘం అని ఈ సంఘం కల్లుగీత అమరుల స్ఫూర్తితో పనిచేస్తుందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి టు వీలర్ బైక్ లు ఇవ్వాలని అన్ని సొసైటీలకు 10 ఎకరాల భూమి కొనుగోలు పథకం తక్షణమే కొని ఇవ్వాలని ఏజెన్సీ గీత సొసైటీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గతంలో ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకొని సొసైటీలను పునరుద్ధరణ చేసి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని వారు అన్నారు ఏజెన్సీ గీత కార్మికులందరికీ సెఫ్టి మొకులు తక్షణమే అందించాలని వారు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అలాగే సర్దార్ సర్వాయి పాపన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. కల్లుగీత కార్మిక న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు గీతా కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్ వచ్చావాయి సారయ్య గౌడ్. మద్దెలబలు మల్లు గౌడ్. ధోనికేలా రాఘవులుగౌడ్. కందుల బాబు గౌడ్.. ధోనికేలా మల్లికార్జున్ గౌడ్. గడ్డం శ్రీధర్ గౌడ్. రంగు సత్యనారాయణ గౌడ్. కక్కెర్ల అశోక్ గౌడ్.. తాటి నవీన్ గౌడ్ చిక్క అశోక్ గౌడ్. గట్టు శంకర్ గౌడ్. మునిగాల వెంకటేష్ గౌడ్. గాజుల ఈశ్వర్ గౌడ్. రామగోని నరేందర్ గౌడ్. లోడే శ్రీనివాస్ గౌడ్. కక్కెర్ల వెంకటేష్ గౌడ్. తాటి లచ్చులు. శ్రీధర్ గౌడ్. మారగోని రాజు గౌడ్. తాటి రాజశేఖర్ గౌడ్. తాటి కనకసేన గౌడ్ మొక్క రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్య కాంతుల దీపావళి!..అమావాస్య చీకట్లను తరిమే పర్వదినం

టైమ్స్ ఆఫ్ వార్త -కామారెడ్డి/భిక్కనూర్

ప్రతి సంవత్సరం ఆశ్వయుజ బహుళ అమావాస్య రోజున భారతదేశమంతటా అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగే దీపావళి. ఈ 'దీపాల వరుస' పండుగ కేవలం వెలుగుల సంబరం మాత్రమే కాదు, ఇది చెడుపై మంచి సాధించిన విజయం, అజ్ఞానంపై జ్ఞానం గెలిచిన శుభ సంకేతం. హిందూ, జైన, బౌద్ధ, సిక్కు మతస్థులు సైతం ఆరోగ్యం, సంతోషం, శ్రేయస్సు కోసం ఆరాధించే దివ్య పర్వదినం ఇది. దీపావళి విశిష్టత: పురాణాల కథనం దీపావళి పండుగ వెనుక అనేక పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా చెప్పుకోవలసినవి:నరకాసుర వధ: ద్వాపర యుగంలో లోక కంటకుడైన నరకాసురుణ్ణి శ్రీకృష్ణుడు, తన సతీమణి సత్యభామ సహకారంతో ఆశ్వయుజ బహుళ చతుర్దశి నాడు సంహరించాడు. నరకుడి పీడ విరగడైనందుకు ప్రజలు ఆ మరుసటి రోజు అమావాస్య చీకట్లను పారదోలుతూ దీపాలు వెలిగించి, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.శ్రీరాముడి అయోధ్య ప్రవేశం: మరొక కథనం ప్రకారం, లంకలో రావణుడిని సంహరించి, 14 సంవత్సరాల వనవాసం పూర్తి చేసుకున్న శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చిన రోజునే ప్రజలు దీపాలను వెలిగించి స్వాగతం పలికారు. ఆనాటి నుంచే ఈ పండుగ ఆనవాయితీగా వస్తుందని చెబుతారు.ఐదు రోజుల వేడుక దీపావళి పండుగను కొన్ని ప్రాంతాలలో ఐదు రోజుల పాటు వైభవంగా జరుపుకుంటారు:ధన త్రయోదశి (ధంతేరాస్) ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు లక్ష్మీదేవిని, ఆరోగ్యానికి అధిపతి అయిన ధన్వంతరిని పూజిస్తారు. ఈ రోజున బంగారం, వెండి వస్తువులు కొనుగోలు చేయడం శుభప్రదంగా భావిస్తారు.నరక చతుర్దశి: ఈ రోజు తెల్లవారుజామునే అభ్యంగన స్నానాలు ఆచరించి, కొత్త వస్త్రాలు ధరిస్తారు. సాయంత్రం వేళ దక్షిణ దిక్కున యమదీపం వెలిగించి అకాల మృత్యు భయం తొలగాలని కోరుకుంటారు.దీపావళి అమావాస్య: ప్రధాన పండుగ రోజు ఇదే. ఈ రోజు సాయంత్రం ఇంటిని దీపాలు, రంగవల్లులతో అలంకరించి, భక్తిశ్రద్ధలతో



మహాలక్ష్మి పూజ నిర్వహిస్తారు. సంపద, శ్రేయస్సు కోసం లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. సాయంత్రం టపాసులు, బాణాసంచా కాల్చి ఆనందాన్ని పంచుకుంటారు.బలి పాడ్యమి (గోవర్ధన పూజ): కార్తీక శుద్ధ పాడ్యమి నాడు జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో బలిచక్రవర్తిని ఆరాధిస్తారు. భగినీ హస్త భోజనం (యమ ద్వితీయ): కార్తీక శుద్ధ విదియ రోజున సోదరులు తమ సోదరీమణుల ఇంటికి వెళ్లి వారి చేతి వంట తిని ఆశీస్సులు తీసుకుంటారు.దీపావళి పండుగ మన జీవితాల్లో కొత్త వెలుగులు, సంతోషం మరియు సౌభాగ్యాన్ని తీసుకురావాలని ఆశిద్దాం. అందరికీ దీపావళి శుభాకాంక్షలు!

## మెదక్ మండలంలో పాతూరు సబ్ స్టేషన్ తనిఖీ

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి.

నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగాలని,విద్యుత్ సరఫరా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.మెదక్ మండలంలో పాతూరు సబ్ స్టేషన్ ను కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడి విద్యుత్ శాఖ సిబ్బందిని కలిసి విద్యుత్ సరఫరా తీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా కొనసాగించాలంటూ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శంగా రక్తదాతల సేవా సమితి

**జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు**

**బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్**

**-గర్భిణీకి రక్తదానం చేసిన నవీన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/భిక్కనూర్

గర్భిణీకి రక్తదానం చేసిన నవీన్ రెడ్డి రక్తం పొలంలో పండేది కాదు రక్తం తయారు చేసేది కాదు రక్తం మానవత్వంతో మరొక మనిషికి రక్తం పంచడమే రక్తదానం కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ,నమిత,అనే గర్భిణీకి అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తమై ఏ నెగటివ్,రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే స్పందించిన రాజంపేట మండల కేంద్రానికి చెందిన నవీన్ రెడ్డి,సహకారంతో వారికీ కావాల్సిన ఏ నెగె టివ్,రక్తం అందజేయడం జరిగింది.సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరం ఉంది అనీ మెసేజ్ గాని ఫోన్ గాని రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు రక్తదానంకు ముందు ఒడాలని కోరారు. రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్, కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికైనా ఎప్పుడైనా రక్తం అవసరం ఉంటే 9848687025,9666620006 నంబర్ లను సంప్రదించగలరు అని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కిషోర్,రాజిరెడ్డి మరియు బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయ డైరీ ఆధ్వర్యంలో పెయినీల పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/సదాశివ నగర్

సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలోని విజయ డైరీలో పాలు పోసే రైతులకు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దీపావళి సందర్భంగా విజయ డైరీ ఆధ్వర్యంలో పేనీలను ఉచితంగా పంపిణీ చేశామని అధ్యక్షులు దొడ్ల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ దొడ్లే రాజేందర్, పాలకేంద్రం సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## యువత క్రమశిక్షణతో మెలగాలి

**ఫైనల్లో గెలుపొందిన జట్టుకు రూ.50000ల నగదు, రన్నరప్ జట్టుకు రూ.25000ల నగదు**

**లక్ష్మణ్ బాబు యువసేన జట్టు మీద వంగ రవి యాదవ్ యువసేన క్రికెట్ జట్టు గెలుపు**

**క్రీడల్లో మెలకువలు నేర్చుకోవాలి**

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనసరి సూర్య**

**బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్**



టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో జరిగిన మెగా క్రికెట్ టోర్నమెంట్లో వంగ రవి యాదవ్ యువసేన క్రికెట్ జట్టు లక్ష్మణ్ బాబు యువసేన జట్టు మీద ఫైనల్లో గెలిచి విజేతగా నిలవగా,ఫైనల్లో గెలిచిన వంగ రవి యాదవ్ యువసేన క్రికెట్ జట్టును తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్యా రామ్ అభినందించి కప్పును మరియు 50,000/- రూపాయల నగదును అందించారు.ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి తోడ్పడతాయని అన్నారు.యువత చెడు మార్గంలో కాక మంచి మార్గంలో నడవాలని క్రీడల్లో ఉన్న మెలకువలను నేర్చుకుని ములుగు జిల్లాకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన కోరారు.రెండవ బహుమతి గెలుచుకున్న లక్ష్మణ్ బాబు యువసేన జట్టుకు 25,000/- రూపాయల నగదును అందించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ మరియు ఫైనల్లో తలపడిన ఇరు జట్ల సభ్యులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

సోమవారం,
20-10-2025



## వంద పడకల ఆసుపత్రికి ఆరుగురు స్పెషల్.డాక్టర్లు...

### తుంగతుర్తి ప్రజల కల నెరవేరుతున్న వేళ....

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి
(పోతరాజు వెంకన్న)




తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు శుభవార్త ఆరోగ్య రీత్యా ప్రభుత్వ హాస్పిటల్ అయిన తుంగతుర్తి పట్టణంలో వంద పడకల హాస్పిటల్ కు ఆరుగురు స్పెషల్ డాక్టర్లు రావడం అభినందనీయమన్నారు.పలు ప్రాంతాలలోని ప్రజలు వివిధ రోగాల కైనా హాస్పిటల్ కి పోవడం జేబులు చిల్లు కావడం జరుగుతున్న బీద కుటుంబాలు అప్పుల పాలుతో అవస్థలు పడుతున్నామని, కొద్దిగా గొప్ప సంపాదించుకున్న డబ్బు రోగాలకి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి మేజర్ గ్రామపంచాయతీలో చిన్న హాస్పిటల్ లను ఏర్పాటు చేస్తూ వైద్య రంగాన్ని మెరుగుపరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వమైన సీఎం రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా మంత్రులు శాసనసభ్యులు మందుల సామెల్ కు తుంగతుర్తి మండల ప్రజలు అభినందనలు తెలియపరిచారు. ఈ ప్రాంతమంతా చాలా బీద కుటుంబాల నుండి వచ్చిన నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య రీత్యా ప్రైవేట్ హాస్పిటల్ కి వెళితే అందిన కాడికి దోచుకోవడం తప్ప ఏమీ బాగు చేయడం లేదని ప్రజలలో మార్పు రావడానికి ఈరోజు ప్రభుత్వ ఆస్పిటల్ లోఅన్ని చికిత్సలను చేసే విధంగా తుంగతుర్తి నియోజకవర్గం లో వంద పడకల హాస్పిటల్ ను నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. దీనితో ఈ ప్రాంతంలోని ఆరు మండలాల ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్యరీత్యా టెస్టులు చేయించు కోవడానికి స్పెషలిస్టుల డాక్టర్లతో సీనియర్ వైద్య బృందంతో ప్రజలకు మేలు జరుగుతుందని ఆకాంక్షతో తుంగతుర్తి మండలం లోని ప్రభుత్వ హాస్పిటల్ కు నూతనంగా ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లను అందివ్వడం తో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీరు సకాలంలో హాస్పిటల్ లో చికిత్సలు చేసినట్లయితే పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని మాకు ఈ హాస్పిటల్ అన్ని హంగుల తో రూపుదిద్దుకున్నట్లయితే ఇక సూర్యాపేటకు వెళ్ళవలసిన అవసరం లేదు ఇక్కడనే అన్ని రకాల జబ్బులకు టెస్టులు స్పెషల్ డాక్టర్లు డెలివరీలు ఆపరేషన్లు టెస్టులతో స్పెషలిస్టులు ఆరోగ్య చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ లెక్టరేట్

దీపావళి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాల కారుచీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని అభిలషించారు.

## శ్రీ పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్..



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

పర్వత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల దుర్గా మల్లేశ్వరి దేవాలయం లో దసరా దేవి శరన్న వరాత్రులు జరిగిన సందర్భంగా కేపీహెచ్ బి ఫోర్త్ ఫేస్ లోని శ్రీ పెద్దమ్మ దేవాలయం దగ్గర పర్వత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు అమ్మ వారికి మేక పోతులతో చేసిన ప్రత్యేక పూజకు పాల్గొనాలని ఆహ్వానించిన సందర్భంగా హాజరైనా టి పి సి సి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాల్గని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో పర్వత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి సభ్యులు తో పాటు తూము వేణు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, మొయినుద్దీన్, సుంకన్న,శివ చౌదరి, సప్పిడి భాస్కర్, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## "భావ ప్రకటన స్వేచ్ఛ కోసం పోరాడుదాం"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సీఎల్సీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా 17వ మహాసభ నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ మహాసభకు సంఘం రాష్ట్ర నాయకులు సంఘం అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తలుగా వచ్చిన పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్. నారాయణరావు మాట్లాడుతూ.. పౌర హక్కుల సంఘం గత ఐదు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ బలమైన పౌర హక్కుల ఉద్యమాన్ని నిర్మిస్తూ, ముందుకు సాగుతున్నదన్నారు. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యమం, తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొంటూనే ప్రజలతో కలిసి హక్కుల ఉద్యమాన్ని నిర్మిస్తున్నదన్నారు. కాశ్మీర్ మొదలు కన్యాకుమారి వరకు, మణిపూర్ నుంచి గుజరాత్ వరకు అన్ని ప్రాంతాల్లోని హక్కులని, మారణ హోమానికి వ్యతిరేకంగా కార్యచరణ కొనసాగిస్తున్నదన్నారు. ప్రభుత్వ వర్గాలు ప్రాంతం, జాతి, మతం, కులాల పేరుతో కొనసాగిస్తున్న అన్ని రూపాల్లోని అణచివేతను పౌర హక్కుల సంఘం ప్రశ్నిస్తున్నది, ప్రజలకు అవగాహన కలిగిస్తున్నదన్నారు. హైకోర్టు న్యాయవాది, సీఎల్సీ రాష్ట్ర నాయకులు వి. రఘునాథ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం రాజ్యాంగం కల్పించిన హక్కులకు ప్రభుత్వాలు జవాబుదారీగా ఉండి అమలు చేయాల్సిన నైతికత ఉందన్నారు. కానీ ఇందిరాగాంధీ మొదలు నరేంద్ర మోడీ వరకు ప్రాథమిక హక్కుల అణిచివేత తప్ప ప్రజాస్వామ్యయుత పరిపాలనకు ఈ దేశ ప్రజలు నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక కర్షక పోరాటాలకు, కనీస భావప్రకటనా స్వేచ్ఛ, ప్రశ్నించడానికి కూడా ఆస్కారం లేని పరిస్థితులు నిర్బంధం కొనసాగుతున్నదన్నారు. ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు గొంతు విప్పాలన్నారు. సీఎల్సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు జలంధర్, బీక్ సింగ్, భాస్కరస్వామి, విజయరామరాజు, ప్రవీణ్, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, వెంకన్న, జెవివి రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు, టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి దాసు, పీవోడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. గోదావరి, కే. సంధ్యారాణి, వివిధ ప్రజాసంఘాల నాయకులు బి. మల్లేష్, నారాయణ, గంగారం, సునంద, అమూల్య, చంద్రశేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సేనతో సేనాని - మన నేల కోసం కలసి నడుద్దాం..

### అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్..




టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

"సేనతో సేనాని – మన నేల కోసం కలసి నడుద్దాం" అంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అందించిన పిలుపు మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ , కుత్బుల్లాపూర్ ఇంచార్జి నందగిరి సతీష్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ ప్రజల కోసం నడవాలనే ఉత్సాహం ఉన్న ప్రతి జనసైనీకుడు, వీర మహిళలు , కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలకు ఉన్న సందేహాలని నివృత్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు..

## షిరిడి నగర్‌లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

### కాలనీ అసోసియేషన్ ఆఫీస్ నిర్మాణం కొరకు తగిన సాయం చేస్తా.. వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి




124 కాలనీ డివిజన్ పరిధిలోని షిరిడి నగర్ లో డ్రైనేజ్ నాలా సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ షిరిడి నగర్ కాలనీ లో ఓపెన్ నాలా కు రిటైనింగ్ వాల్ కొంతమేర పెండింగ్ ఉందని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు కాలనీ అసోసియేషన్ ఆఫీస్ నిర్మించుకుంటామని కార్పొరేటర్ కి తెలియచేయగా సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్, అసోసియేషన్ ఆఫీస్ నిర్మాణం కొరకు తగిన సాయం చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శిరిడి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్ శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మూర్తి, ట్రెజరర్ ప్రవీణ్ సింగ్, సభ్యులు చంద్రమౌళి, ప్రకాష్, ఉదయ్ కిరణ్, సాయిబాబా, రాజేష్, సురేష్ బాబు, రమేష్, రాంగోపాల్, ఆనందబాబు , మూల్చంద్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## "వీఆర్ లైఫ్‌స్టైల్ టెక్స్టైల్ షాప్ ను ప్రారంభించిన రాజేశ్వర్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లీ బాలకృష్ణ నగర్‌లో నూతన టెక్స్టైల్ దుకాణం "వీఆర్ లైఫ్‌స్టైల్" ప్రారంభోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు యువ నాయకుడు వర్షిత్ ఆహ్వానం మేరకు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు, వర్షిత్, మిత్రులు కలిసి వడ్డేపల్లి రాజేశ్వరరావు కి ఘన స్వాగతం పలికి సన్మానించారు."కూకట్‌పల్లిలో వీఆర్ లైఫ్‌స్టైల్ వంటి నూతన టెక్స్టైల్ దుకాణం ప్రారంభమవడం ఎంతో ఆనందదాయాకమని. స్థానిక యువత వ్యాపార రంగంలోకి అడుగుపెడుతూ సమాజానికి ఆదర్శంగా నిలవడం ప్రశంసనీయం. నేటి యువత పరిశ్రమలు, వ్యాపారాలు అభివృద్ధి చేస్తూ స్థానికంగా ఉపాధి అవకాశాలు సృష్టించడం ఎంతో అవసరం. వీఆర్ లైఫ్‌స్టైల్ దుకాణం కూకట్‌పల్లి ప్రజలకు ఉత్తమమైన నాణ్యమైన వస్త్రాలను అందిస్తుందని నమ్మకం వ్యక్తం చేస్తున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దానబోయిన నర్సింగ్, దుర్గాప్రసాద్ రావు,ప్రశాంత్ రావు,శివ పటేల్ రాము తదితరులు పాల్గొన్నారు...

## విధి నిర్వహణలో గుండె పోటుతో మృతి చెందిన మున్సిపల్ కార్మికుడు ఘనపురం రామకృష్ణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విధి నిర్వహణలో గుండె పోటుతో మృతి చెందిన మున్సిపల్ కార్మికుడు ఘనపురం రామకృష్ణ నగరంలోని ఆనంద్ నగర్ ప్రాంతానికి చెందిన ఘనపురం రామకృష్ణ గత పది సంవత్సరాలుగా మున్సిపల్ కార్పొరేషన్ లో ఔట్ సోర్సింగ్ శానిటేషన్ కార్మికుడిగా టాటా ఏసి వాహనంపై విధులు నిర్వహిస్తున్నడు. నాగారం ప్రాంతంలోని డంపింగ్ యాడ్ లో చెత్తను ఖాలి చేసి వస్తూ వర్ని చౌరస్తాలో టాటా ఏసి వాహనంలో ఉండగానే చెతిలో నొప్పిగా ఉందని డ్రైవర్ నిలఖంఠంకు చెప్పడంతో హాస్పిటల్ వెళ్లమని డ్రైవర్ నీలకంఠ చెప్పడంతో వాహనం దిగి అక్కడే కూలిపోవడంతో డ్రైవర్ నీలకంఠం కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ లో ఒక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. హాస్పిటల్ కు వెల్లాక డాక్టర్లు పరిరక్షకులు నిర్వహిచి ఘనపురం రామకృష్ణ మృతి చెందారని చెప్పారు. మృతుడు రామకృష్ణకు భార్య అనుషా, 5 సంవత్సరాల పాప నివేదిత ఉన్నారు. రామకృష్ణ మృతి చెందిన విషయం తెలుసుకున్న మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ బిఎల్ టీయూ నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండి వెంకట్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుడు రామకృష్ణ కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ కార్పొరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జి. గంగా శంకర్, ప్రధాన కార్యదర్శి పి. నవీన్ నాయకులు మోహన్ గౌడ్, రాకేష్, స్వామి అబ్దుల్ ఖాదర్, విజయ్ మోతే, లక్ష్మి నారాయణ,పాల్గొన్నారు.

## గ్రూప్-2 లో అర్హత సాధించి నియామక పత్రం అందుకున్న ప్రవళిక...

### నియామకపత్రాన్ని అందచేసిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




(ఇబ్రహీంపట్నం అక్టోబర్ 19 టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి)

ప్రజా ప్రభుత్వంలో గ్రూప్ –2 పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆదివారం శిల్ప కళావేదికలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. అందులో భాగంగా మన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలంలోని పిల్లి పల్లివాసిఅయ్యగాని ప్రవళిక అనే అమ్మాయి గ్రూప్–2 లో అర్హత సాధించగా నేడు శిల్పకళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ,మన నియోజకవర్గం నుండి ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.రేపటి నుంచి ఈ సైన్యం తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములవుతారని,అమరవీరుల ఆశయ సాధన, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యతను తీసుకుంటారని ఆకాంక్షించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 20-10-2025


# ఫోటో 4 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెట్టిన అక్రమ బాణసంచా షాపు

**బాణసంచా షాపు పర్మిషన్ ఒకచోట -పెట్టింది ప్రభుత్వ కాలేజీ స్థలంలో**

**ఫోటోలు తీసిన జర్నలిస్టులపై షాపు యజమాని మోర్ల వంశీకృష్ణ వీరంగం**

**నా ఇష్టం నేను ఎక్కడైనా పెడతా ఏం చేసుకుంటారో చేసుకోండి...**

**నడిరోడ్డుపై వంశీకృష్ణ జర్నలిస్టులపై వీరంగం..**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బాణసంచా షాపు కోసం పర్మిషన్ ఒకచోట తీసుకొని అందుకు విరుద్ధంగా బోనకల్ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో బాణసంచా షాపు ఆదివారం ఉదయం వెలిసింది. దీంతో జర్నలిస్టులు బాణసంచా షాపు ఫోటోలు తీసుకొని వెళ్లారు. సుమారు పావుగంట తర్వాత ఆ షాపు నాది అంటూ బోనకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, నేను లా చదివా అంటూ జర్నలిస్టుల వద్దకు వెళ్లి నడిరోడ్డుపై మోర్ల వంశీకృష్ణ వీరంగం సృష్టించిన సంఘటన మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయము వద్ద ఆదివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి..బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఓ బాణసంచా షాపు ఆదివారం వెలిసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ కార్యాలయం అధికారులు అనుమతి ఇచ్చిన చోటే బాణసంచా షాపు నిబంధనల ప్రకారం పెట్టుకోవాలి. కానీ బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఓ



బానిసంచాయ షాపు ఆదివారం ఉదయం వెలిసింది. దీంతో జర్నలిస్టులు ఫోటోలు తీసుకొని వెళ్లారు. పావుగంట తర్వాత ఆ షాపు నాదేనని ఫోటోలు ఎందుకు తీసావ్ అంటూ ఫోటోలు వెంటనే డిలీట్ చేయాలంటూ లేకపోతే నీ అంతు చూస్తానంటూ జర్నలిస్టులపై మోర్ల వశీకృష్ణ వీరంగం వేశాడు. బాణసంచా షాపు నిబంధన ప్రకారం ప్రభుత్వ స్థలంలో ఉ ండకూడదని అందువలనే తాము ఫోటోలు తీశామని జర్నలిస్టులు చెబుతున్న వినిపించుకోకుండా నా ఇష్టం వచ్చిన చోట పెట్టుకుంటా మీరు ఎవరూ ఫోటోలు తీయటానికి అంటూ దౌర్జన్యానికి దిగాడు. నేనెవరో తెలుసా అంటూ జర్నలిస్టులపై వంశీకృష్ణ వీరంగం వేయటంతో అక్కడే ఉన్న కొంతమంది ఆశ్చర్యానికి గురయ్యారు. అది ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలం కాదు, అది కాలేజీ స్థలం అని చూపించు అంటూ వీరంగం వేశాడు. నేను లా చదివా, నేను కోర్టులోనే తేల్చుకుంటా అంటూ వంశీకృష్ణ సైకో లా ప్రవర్తించాడు. అక్కడే ఉన్న కొంతమంది ఏమి జరుగు తుందోనని ఆందోళనకు గురయ్యారు. నేను అందరికీ డబ్బులు ఇచ్చానని, ఇక్కడే షాపు ఉంచుతానని నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అటూ అసభ్య పదజాలంతో దూషణలకు దిగాడు. అధికార పార్టీ చెందిన వ్యక్తి అని అహంకారంతోనే వృత్తి నిర్వహణలో భాగంగా ఫోటోలు తీసుకొని వెళ్ళిపోయినా జర్నలిస్టులపై ఆ తర్వాత జర్నలిస్టుల వద్దకు వెళ్లి వంశీకృష్ణ వీరంగం సృష్టించడం మండల కేంద్రంలో చర్చనీయాంసముగా మారింది. బోనకల్ - ఖమ్మం ప్రధాన రహదారిని ఆనుకొని నిత్యం వేలాదిమంది ప్రయాణికులు వెళ్లే మార్గంలో అత్యంత ప్రమాదకరంగా బాణసంచా షాపు పెట్టి వంశీకృష్ణ వీరంగం సృష్టించడం పట్ల ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండిస్తున్నారు. నిత్యం ప్రయాణికులు, ప్రజలతో రద్దీగా ఉండే నడిరోడ్డు పక్కన అక్రమంగా అనుమతులు లేకుండా బాణసంచా షాపు పెట్టడమే కాక ఫోటోలు తీసిన జర్నలిస్టులను బెదిరిస్తూ దౌర్జన్యానికి పాల్పడటం ఆందోళన కారంగా మారింది. కేవలం అధికార పార్టీ అని అహంకారంతోనే వంశీకృష్ణ నడిరోడ్డుపై జర్నలిస్టులపై వీరంగం సృష్టించాడని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు మార్గంలో ప్రమాదకరమైన బాణాసంచా షాపు పెట్టి విలేకరులపై వీరంగానికి పాల్పడిన వంశీకృష్ణ తీరుపై మండల జర్నలిస్టులు తీవ్రంగా ఖండిస్తున్నారు. కాలేజీ స్థలంలో బాణసంచా షాప్ కి అనుమతి ఇవ్వలేదు: పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి మోర్ల వంశీకృష్ణకు స్థానిక సాయిబాబా గుడి ఎదురుగా గల వెంచర్ల లో అనుమతి ఇచ్చామని, బోనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో అనుమతి ఇవ్వలేదని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి తెలిపారు. అనుమతి లేకుండా ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్థలంలో పెట్టిన షాపుని అక్కడ నుంచి తొలగిస్తామని తెలిపారు. అదేవిధంగా అనుమతి తీసుకొన్న స్థలంలోనే బాణసంచా షాపు పెట్టుకోవాలని షాప్ యజమానులకు ఆమె సూచించారు. అనుమతులు లేని చోట నుంచి షాపులను తరలిస్తామని తెలిపారు.

# నిన్నటి బిసి బందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బంద్ ఫర్ జస్టిస్ పేరుతో నిన్న రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపునివ్వడంతో నిన్న నిజామాబాద్ జిల్లాలో బందు పెద్ద ఎత్తున విజయవంతమైంది. ఈ బందుకు సహకరించిన ప్రతి ఒక్క రాజకీయ పార్టీ నాయకులకు,కుల సంఘాల నాయకులకు,వివిధ వర్తక సంఘాల నాయ కులకు,వివిధ సేవా సంఘాలకు అందరికీ కూడా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఈ బందుకు మద్దతు ఇచ్చి బందులో బందులో పాల్గొన్న మీడియా మిత్రులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నాడు. ఈ బందు ఆరంభం మాత్రమే మాకు బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఇంకా పోరాట స్ఫూర్తితో పోరాట పటిమతో పోరాడుతామని రాష్ట్ర ఉపాధ్యక్షులు



బుస్స ఆంజనేయులు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నరాల సుధాకర్ తో పాటు బుస్సా ఆంజనేయులు, కరిపే రవీందర్, శంకర్, మాడవేడి వినోద్, బగ్గలి అజయ్, శ్రీలత, విజయ్, చంద్రకాంత్, బసవసాయి, చంద్రమోహన్, నరసయ్య వాసంజయ, ఓంకార్, మురళి కైరం కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో నిందితుడిని కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను ముమ్మాటికి కావాలని చేసిన హత్యను కాబట్టి నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం రాత్రి నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ కొరకు మెడికల్ రిప్రజెంటిటీ నిజామాబాద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు. సభ్య సమాజం సిగ్గుపడే విధంగా శాంతిభద్రతలను కాపాడే పోలీస్ ను హత్య చేయడం బాధాకరం అన్నారు. పోలీసులు వెనకడుగు వేయకుండా నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు నిజామాబాద్ లో శాంతిభద్రతలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. గంజాయి మత్తు పదార్థాలను నిషేధించాలని డిమాండ్ చేశారు. గంజాయి మత్తుకు బానిసఐ యువకులు ఈ విధంగా తయారవుతున్నారని అన్నారు. పోలీసులు నిందితుడు రియాజ్ ను అరెస్టు చేయడం జరిగిందని అందుకు నిందితుడిని కఠినంగా శిక్ష పడాలంటే జిల్లాలో ఉన్న ఇతర అల్లరి ముఖాలకు భయం కలిగే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రాజ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీకాంత్, సంపత్, జగదీష్, గంగ మోహన్, రాజేశ్వర్, ఉమామహేశ్వర్, ప్రశాంత్, రాజేశ్వర్ గుప్తా, అశోక్, నరేందర్, విక్రమ్, కిరణ్, స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో సైన్స్ క్విజ్ సందర్శనకు ఎంపికైన పెద్ద మల్లారెడ్డి విద్యార్థిని

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి పదవ తరగతి చదువుతున్న వడ్ల లక్ష్మీప్రసన్న భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం ఇస్రో, సైన్స్ క్విజ్ సుదర్శనకు ఎంపికైంది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సగ్వాన్,డీఎస్ఓ, సిద్ధరాం రెడ్డి లఆధ్వర్యంలో ఆమె ఇస్రోక్లు ప్రధానో పాధ్యాయురాలు ప్రసూన దేవి తెలిపారు. విద్యార్థిని ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.



# మహోత్సవంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శ్రీ శృంగేరి శంకరమఠం బాసర శ్రీ లలితా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠా, శిఖర మహా కుంభాభిషేక మహోత్సవంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆశ్వీయుజ కృష్ణ ఏకాదశి నుంచి త్రయోదశి వరకు ( ఈనెల 17 నుంచి 19 వరకు) బాసరలోని శ్రీ శృంగేరి శంకరమఠం వారిచే నిర్వహించబడిన శ్రీ లలితా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠా, శిఖర మహా కుంభాభిషేక మహోత్సవం భక్తి, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవంతో ఘనంగా ముగిసింది. ఆదివారం ఉదయం 8:30 గంటలకు శ్రీశ్రీశ్రీ జగద్గురు విధుశేఖర భారతీ మహాస్వామి సన్నిధానం వారు తమ అమృతహస్తములతో శ్రీ లలితా చంద్రమౌళీశ్వర స్వామి వారి ప్రతిష్ఠా, శిఖర మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ పవిత్ర ఘట్టం సందర్భంగా వేదఘోషాలు, మంత్రోచ్చారణలు, హెూమాలు, పూర్ణాహుతులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. ఈ మహోత్సవంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని జగద్గురువుల దివ్య ఆశీర్వచనాలను స్వీకరించారు. ఈ మూడు రోజుల మహోత్సవంలో రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని దైవదర్శనం పొందారు. ఈ సందర్భంగా శృంగేరి శంకరమఠం - బాసర ట్రస్ట్ సభ్యులు, వేదపండితులు, ప్రజాప్రతినిధులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అన్ని వర్గాల వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిక



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఆర్మూర్ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ మాలిక్ బాబా, మర్కజ్ కమిటీ ప్రెసిడెంట్ ఖలీం, సయ్యద్ అహ్మద్, అమ్జద్, జాహీద్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా వేసి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ మెంబర్ అజీమ్, రజనీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేర చరిత ఉన్న రియాజ్ లాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ప్రమోద్ మృతి పై జోర్పూర్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / నందిపేట్

నేర చరిత ఉన్న రియాజ్ లాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆనంది యూత్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. నందిపేట్ మండలంలోని జోర్పూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం కానిస్టేబుల్ ప్రమోద్ మృతి పట్ల సంతాపం తెలిపారు. అనంతరం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జోర్పూర్ గ్రామ బి ఆర్ ఎస్ నాయకుడు రాము మాట్లాడుతూ పోలీసు వాన్ని చూడకుండా కత్తితో దాడి చేయడం నేర ప్రవృత్తిని తెలియజేస్తుందని అన్నారు. ఇలాంటివారు జిల్లాలో చాలామంది ఉన్నారని ఇలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. యువత గంజాయి మత్తులో ఏం చేస్తుందో అర్థం కావడం లేదని మత్తులోనే ఇలాంటి చాలా సంఘటనలు జరుగుతున్నాయన్నారు. నిందితుడు రియాజ్ ను పోలీసులు ఎన్కౌంటర్ చేశారని తెలిసిందని, ఒకవేళ చేయకపోతే వెంటనే ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రమోద్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలని కోరారు.ప్రమోద్ కుటుంబానికి జోర్పూర్ గ్రామ ప్రజలు సంతాపం తెలిపారు.

# ఘనంగా కల్లు గీత కార్మిక సంఘం వేడుకలు

**నేటికీ సంఘం ఏర్పడి 68 సంవత్సరాలు**



టైమ్స్ ఆఫ్ వార్త - మరిపెడ

మహబుబబాద్ జిల్లా మరిపెడ మండలం రాపురం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి నేటికీ 68 సంవత్సరాలు కావస్తున్నా సందర్భంగా గ్రామం లో యువకులు సంఘం నాయకులు అందరూ కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు తరువాత నూతనంగా మండల అధ్యక్షులుగా ఎన్నికైన ఈరగాని శ్రీనివాస్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను మండల అధ్యక్షులు గా ఎన్నుకున్నా సంఘం నాయకులకు జిల్లా అధ్యక్షులు కార్యదర్శి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు రాంపేల్లి బుచ్చిరాములు నాగన్న ఈరాగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఆదివారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సొసైటీ సభ్యులు సొసైటీలో బాణా సంచా పేల్చి, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ క, జిల్లాలోని జిల్లా స్థాయి అధికారులకు, ఉ ద్యోగులకు, ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌ



సింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షులు మొండయ్య, సభ్యులు నాగేశ్వరరావు, ప్రసాద్, లక్ష్మి నారాయణ, రాజమౌళి, సంపత్, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 20-10-2025


## ఐఎంఏ నూతన కార్యవర్గం ఎన్నిక



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని పాత మంచిర్యాలలో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో 2025 – 26 సంవత్సరానికి గాను ఐఎంఏ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఎంసి లీగల్, ఏథికల్ కమిటీ సభ్యుడు డాక్టర్ యెగ్గన శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నూతన అధ్యక్షునిగా డాక్టర్ రావుల రవి ప్రసాద్, ముఖ్య కార్యదర్శిగా డాక్టర్ అనిల్ ముత్తినేని, కోశాధికారిగా డాక్టర్ సంతోష్ చందూరి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ యెగ్గన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐఎంఏ నూతన కార్యవర్గం వైద్యుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజారోగ్య సంరక్షణ, ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యంగా దెబ్బతీస్తున్న వారి పైన చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐఎంఏ నూతన కార్యవర్గం ప్రజా ఆరోగ్యం మెరుగుపరుచుటకు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా నకిలీ వైద్యుల నుండి ప్రజలను కాపాడే పనిలో టీజీఎంసి తో కలిసి పని చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు డాక్టర్ విశ్వేశ్వర రావు, డాక్టర్ చంద్రదత్, డాక్టర్ కేఎంఎన్ శ్రీనివాస్, డాక్టర్ జె సురేష్, డాక్టర్ సోలమన్ రాజ్, డాక్టర్ సుఖభోగి, డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ ఆర్ కీర్తి, డాక్టర్ ఏ కుమార్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ రమణ, డాక్టర్ డి భరత్ వంశీ, డాక్టర్ బద్రి నారాయణ, డాక్టర్ మల్లేష్, డాక్టర్ ప్రసాద్ చౌదరి, డాక్టర్ చీకోటి శ్రీకాంత్, డాక్టర్ సిద్దం అభిషేక్, డాక్టర్ బిల్ల వికాస్ లు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించాలి..!

### సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు జినక ఎర్ర వెంకన్న

**టైమ్స్ ఆఫ్ వార్త – మరిపెడ**



మహబుబబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామ సమస్యలను పరిష్కరించాలని అట్లాగే, అన్ని బజార్లలోఉన్న స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు జినక ఎర్ర వెంకన్న అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు చేసినప్పటికీ అవి మూడు రోజుల ముచ్చటగానే ముగిశాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీపావళి పండుగ రోజున వీధిలైట్లు లేక కొన్ని బజార్లు చిమ్మ చీకట్లో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. అంతేగాక గ్రామంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ రాక ఇండ్లలో తడిచెత్త ,పొడి చెత్త పేర్కపోయిందన్నారు. దోమలు ఈగలు పెరిగిపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన చెందారు. నందిపాటి వీరయ్య ఇంటి నుండి తీగల లలిత ఇంటి వరకు ఉన్న సైడ్ కాలువ పూడిక తీసేవారు లేక కాలువ పూడిపోయిందని, దీంతో బజార్లలో వరద నీరు ఇండ్లలోకి వస్తుందని ఆరోపించారు. సంవత్సరమైనా గ్రామపంచాయతీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని వెంటనే అధికారులు స్పందించి పూడికతీత పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన అధికారులను కోరారు.

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్య సంక్షోభంపై చర్యలు తీసుకోవాలి

### పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కి లేఖలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాపరమైన సంక్షేమంపై వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాపరమైన అత్యవసర సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి చేరేలా, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆదివారం ప్రత్యేకంగా లేఖలు పంపించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం (బిఏఎస్ఎస్) కింద చదువుతున్న దాదాపు 25 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రభుత్వ చెల్లింపులు ఆలస్యం కావడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొంతమంది పిల్లల తల్లిదండ్రులు వచ్చి తనకు స్వయంగా విజ్ఞప్తి చేశారని లేఖలో తెలిపారు. ప్రభుత్వం నుంచి సుమారు 200 కోట్ల రూపాయల బకాయిలు ప్రైవేట్ పాఠశాలలకు చెల్లించాల్సి ఉందని, ఈ ఆలస్యంతో పాఠశాలలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తూ, తరగతులకు అనుమతించకపోవడం, హెచ్చరికలు ఇవ్వడం, సదుపాయాలు నిలిపివేయడం వంటి చర్యలు తీసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద, వెనుకబడిన కుటుంబాలు తీవ్ర సమస్యల్లో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రైవేట్ పాఠశాలలకు పెండింగ్ రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల ఛేసి, విద్యార్థుల విద్యలో అంతరాయం కలిగించకుండా చూడాలని, చెల్లింపులు లేవన్న కారణంతో విద్యార్థుల ప్రవేశం లేదా తరగతులు నిరాకరించకుండా బిఏఎస్ఎస్ పథకం కింద ఉన్న పాఠశాలలకు ఆదేశాలు ఇవ్వాలని, భవిష్యత్తులో నిధుల విడుదలకు పారదర్శకమైన, సమయబద్ధమైన విధానం రూపొందించాలని సూచించారు. ఈ పథకంలో చదివే విద్యార్థులు సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన వారిని, వారికి న్యాయమైన విద్య అందించడమే సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీక అని తెలిపారు. ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ లు అత్యవసరంగా పరిష్కరించి, విద్యార్థుల భవిష్యత్తు రక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## చర్చి గోడ నిర్మాణం కొరకు సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు..



**టైమ్స్ ఆఫ్ వార్త – ముదిగొండ**

మండల పరిధిలోని బాణాపురం గ్రామం లో ఎస్సీ కాలనీలో సెవెంత్ డే చర్చి ( సంఘస్తులకు) ప్రహరీ గోడ నిర్మాణం చేయుట కొరకు దాతగా బాణాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఉన్నం పూర్ణ చంద్రరావు రూ.50,000లను, అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ఆవుల పెద్ద అప్పిరెడ్డి, శ్రీ వట్టికూటి వెంకటేశ్వర్లు ,మరికంటి వెంకటేశ్వర్లు, మాజీ గ్రామ అధ్యక్షులు,కందుల వెంకటేశ్వర్లు, భూక్య ధర్మానాయక్, శీలం శీను గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మత్కేపల్లి వ్యవసాయ శాఖ మార్కెట్ డైరెక్టర్ గుండాల వెంకటప్పయ్య,గుండు వెంకట్, మరికంటి గోపయ్య, గార్లపాటి శ్రీకాంత్,మేడి సుధాకర్ బాణాపురం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పాస్టర్ ఇశ్రాయేలు,మాజీ వార్డ్ నెంబర్ బొడ్డు బొందయ్య,గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బెందు లక్ష్మణ్ యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు,ఎస్సీ కాలనీ పెద్దలు,సిపిఎం సీనియర్ నాయకులు,చర్చి సంఘ స్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు నివాళులర్పించిన మడుపల్లి



**టైమ్ ఆఫ్ వార్త చింతకాని**

ఈరోజు చింతకాని గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బోలగాని వెంకట్రామయ్య మృతిచెందినారు.వారి పార్థివ దేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్,గ్రామ మాజీ సర్పంచ్ బండి సుభద్ర మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కే కాసిం సాహెబ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి తిరపయ్య,గ్రామ కాంగ్రెస్ నాయకులుబచ్చు వెంకట నరసయ్య టిడిపి నాయకులు జక్కి వీరబాబు, తదితరులు నివాళులర్పించారు.

## బోనకల్ లో పత్తి చేను పరిశీలిస్తున్న ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మాదినేని

**టైమ్స్ ఆఫ్ వార్త బోనకల్**

ఈ సంవత్సరం అధిక వర్షాల వలన పత్తి సాగుచేసిన రైతులకు దిగుబడి సరిగా రాకపోవడం వలన, పండిన కొద్ది పంటకు ప్రభుత్వం సరైన ధర ప్రకటించకపోవడం వలన ఈ సంవత్సరం పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మాదినేని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బోనకల్ లో రావినూతల గ్రామానికి చెందిన దుద్దుకూరి మోహన్ రావు పత్తి చేనును ఆయన ఆదివారం సిపిఎం బృందంతో కలసి పరిశీలించారు. మోహన్ రావు అనే రైతు నాలుగు ఎకరాల భూమిని ఎకరానికి 20000 కౌలు చెల్లించి, ఎకరానికి 50వేల రూపాయలు ఖర్చు చేసి పత్తి సాగు చేశాడని తీవ్ర వర్షా భావాల వలన ఎకరానికి నాలుగు క్వింటాలు మాత్రమే దిగుబడి రావటం వలన రైతు తీవ్రంగా నష్టపోయాడని ఇది ఒక్క మోహన్ రావు అనే రైతుకి జరిగిన నష్టం కాదని ఖమ్మం జిల్లా పత్తి రైతులందరి పరిస్థితి ఇలాగే ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ రైతు సంఘం కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, తెల్లాకుల శ్రీనివాసరావు, దొండపాటి సత్యనారాయణ, కూచిపూడి మురళి, గుగులోతు పంతు నాయక్, గుగులోతు నరేష్, కుక్కల కోటేశ్వరరావు, ఉప్పర శ్రీను, బత్తినేని రాంబాబు, కొమ్మినేని పురుషోత్తం, చేపూరి వెంకటేశ్వర్లు, బూర్గుల అప్పాచారి, వై కృష్ణ, రైతు దుద్దుకూరి మోహన్ రావు పాల్గొన్నారు.



## విద్యపై రాజీ లేదు

### అంతర్జాతీయ ప్రమాణాలతో.నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం

### బోనకల్ లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలన

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**టైమ్స్ ఆఫ్ వార్త బోనకల్**

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించిన ఉపముఖ్యమంత్రి. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలన చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

### బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్యను పరామర్శించిన ఉపముఖ్యమంత్రి భట్టి..



ఈ కార్యక్రమంలో...మాజీ శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండబాల కోటేశ్వరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు జోన్ ఇంచార్జ్లు తదితరులు పాల్గొన్నారు.

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**


## ఆయుర్వేద వైద్యశాలను ప్రారంబించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త – ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చౌరస్తాలో డా.పూనమ్ పరమేశ్వర్ నూతనంగా ఏర్పాటు చేసిన పరమిత ఆయుర్వేద మెడికల్ క్లినిక్ ను ఆదివారము తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రారంబించారు . ఈ సందర్భంగా క్లినిక్ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. మన ప్రాచీన ఋషులు, మునులు మనకి అందజేసిన ఆయుర్వేదంతో ఎన్నోరకాల వ్యాధులు సైతం నయమవుతాయని, అలంటి ఆయుర్వేదం యొక్క గొప్పతనం ఏంతో ఉందని ప్రజలకు మంచి వైద్య సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. అయాన వెంట రేండ్ల రాజన్న, అట్ల గోవర్ధన్ రెడ్డి, ఎంబడి అక్షయ్, దినేష్, రహీమ్ ఖాన్, అర్ఫత్ తదితరులున్నారు.

## వందనం గ్రామంలో ఇంటర్ విద్యార్థి జస్వంత్ మృతి



**టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని**

ఆర్ఎంపీ చేసిన వైద్యం వికటించి విద్యార్థి మృతి చెందినట్లు ఆరోపిస్తూ కొదుమూరు ఆర్ఎంపీ వైద్యుడు ఇంటిముందు కుటుంబీకులు మృతదేహంతో పెద్ద ఎత్తున ఆందోళన.

## నక్సల్స్ రహిత జిల్లాలకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)..


త్వరలోనే దేశంలో నక్సల్స్ రహిత జిల్లాలుగా మాతుతాయని ఆయన చెప్పారు. ఇంతకాలం నక్సలిజం కారణంగా అనేక జిల్లాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశమంతా దీపావళి వేడుకలు జరుపుకు ంటున్న సమయంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు చీకటి నుంచి వెలుగు వైపు అడుగులు పడుతున్నాయని అన్నారు. నక్సల్స్ కారణంగా ఆ ప్రాంతాల్లో రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్మాణానికి కూడా నోచుకోలేదని ఆయన చెప్పారు. నక్సల్స్ రహిత జిల్లాలుగా మారడంతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్రం చర్యలు చేపట్టిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
20-10-2025



# బీసీ బంద్ వెనుక రాజకీయ బందీలు?

(మొదటి పేజీ తరువాయి)..




అయితే జాతీయ రాజకీయ పార్టీలతో పాటు, ప్రాంతీయ పార్టీలో ఎవరికి వారే వారి అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు బి సి బంద్ పేరిట రోడ్లు ఎక్కాయి. ముందుగా అధికార కాంగ్రెస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించి వారి హక్కులను కాపాడడానికి అంటూనే, తమ వైఫల్యాల నుండి రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించే లక్ష్యంతో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను ఇచ్చాం, వాటిలో ఉన్న దోషాలను ప్రజల ముందు ఉంచకుండా తమ ప్రభుత్వం చట్టపరంగా పోరాడుతున్నాం, చేసిందంతచేశాం, కానీ హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు బిన్నంగా వచ్చాయి, అని ప్రజలతో అనిపించుకోవడానికి బిబిసీ బంధులిప్రజలతోనే అనిపించుకోవాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నం అని రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ అధికార కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీసీ రిజర్వేషన్ పై విమర్శిస్తూనే, ప్రజాక్షేత్రంలో తాము బీసీలకు మద్దతిస్తున్నాం అనే ఇమేజ్ సాధించుకోవడమే లక్ష్యంగా బీసీ రాష్ట్ర బంద్ లో పాల్గొంది, అయితే కేంద్ర ప్రభుత్వంతో 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఒప్పించేందుకు చేసిన ప్రయత్నా లను చెప్పుకోలేక విఫలమైందని రాజకీయ విశ్లేషణకు అభిప్రాయపడుతున్నారు. బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మా 10 సంవత్సరాల పరిపాలన హాయంలో తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు న్యాయం చేసాం అని చెప్పుకుంటూనే తమ ప్రభుత్వం బీసీ కమిషన్ సిఫారసులను పూర్తిగా అమలు చేయకపోయాం, ప్రస్తుతం బీసీలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బిసిల (42 శాతం) రిజర్వేషన్ల పేరుతో వారి మద్దతును తిరిగి పొందాలని రాజకీయ జెండాతో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రాష్ట్ర బంద్ బందులో ధర్నాలు చేపట్టి నిరసన ప్రదర్శనలలో పాలు పంచుకొన్నది..

### వామపక్షాలు చిన్న పార్టీలు

సామాజిక న్యాయం మా లక్ష్యం పేరుతో రాష్ట్రవ్యాప్త బంధు ధర్నాలలో వారు పాల్గొనడంతో వారి ఉనికి ప్రదర్శించుకునే అవకాశం వచ్చింది. జాతీయ, ప్రాంతీయ పార్టీలు చేపట్టిన ధర్నాలు వారిచ్చే స్లోగన్లలో గొంతు కలుపుతూ వారి సామాజిక న్యాయం మీడియా దృష్టి ఆకర్షించేందుకు చేసిన ప్రయత్నాలను సద్విని యోగం చేసుకున్నాయి. కుల సంఘాలు తామే బిసి 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని చెప్పుకుంటూనే వారి అస్తిత్వం కోసం వివిధ రాజకీయ పార్టీలు చేపట్టిన బిసి బందు, ధర్నాలలో పాల్గొని మీడియా దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు చేశాయి. అంతేగాక కుల సంఘాలు కూడా జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు చేపట్టిన బీసీ బందు కార్యక్రమాల్లో పాల్గొని వారి అస్తిత్వాన్ని కాపాడుకున్నాయి. ఎవరికోసం బీసీ బందు అని తెలంగాణ ప్రజల ప్రశ్నలకు జవాబు చెప్పుకోలేక ధర్నాల ద్వారా గొంతు చీల్చుకొని చూపంచు అగ్రహం కోర్టుల పైనా? లేక గతం లో సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్లెన్స్, తారుమారుకావడంతో, తట్టుకోలేక, బీసీ రిజర్వేషన్ల విషయంలో చట్టపర న్యాయం కన్నా వివిధ రాజకీయ పార్టీల నాయకుల లెక్కలుగా మారాయి?. బీసీల పాత రిజర్వేషన్లు, మార్గాలను సమీక్షించుకునే ప్రయత్నాలు చేస్తుంది. ఇదిగాక రిజర్వేషన్ల చర్చలలో న్యాయం కన్నా నాయకుల లెక్కలు ఎక్కువ! అంటూ బీసీల నినాదాలుగా మారాయి. ఇప్పటికైనా బిసి 42 శాతం రిజర్వేషన్లపై చట్టం ప్రకారం, పోరాటం చట్టం కోసం కాదు చిహ్నం కోసం హక్కులు, బాధ్యతలు సాధ్యమవుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## చత్తీస్ గడ్ నుంచి గంజాయి తీసుకొస్తున్న బ్యాచ్‌ను పట్టుకున్న బిబినగర్ పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి భువనగిరి జిల్లా



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండలం కొండమడుగు మెట్టు సర్వీస్ రోడ్డు పై పెట్రోలింగ్ చేస్తున్న బీబీనగర్ పోలీస్ సిబ్బంది అనుమానాస్పదంగా ఆగి ఉన్న ఆటోపై విచారణ చేపట్టారు. ఆ ఆటోలోని నలుగురు వ్యక్తులను గుర్తించారు. వారు భూక్యా ఆజాద్ నాయక్ (వయసు 22, డిగ్రీ స్టూడెంట్, బొడుప్పల్), వల్లెపు వంశీ (26, మేస్త్రీ, రావినారాయణ కాలనీ, హైదరాబాద్), మేకల స్టాలిన్ (20, లేబర్, రావినారాయణ కాలనీ), బుడ్డ సునీల్ (21, డిగ్రీ సెకండిఇయర్, రాపిడో ఆటో సర్వీస్, రావినారాయణ కాలనీ)గా తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఛత్తీస్ ఘడ్ నుండి అక్రమంగా తీసుకొని వచ్చిన గంజాయిని విక్రయించడానికి ప్రయత్నిస్తున్న వారిని అదుపులో తీసుకున్నారు. వారి వద్ద ఉన్న గంజాయి మొత్తం గంజి 1.394 గ్రాములు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతడి ఆటో (TS 11 T1817) 3 సెల్ ఫోన్లను సీజ్ చేశారు. ఈ కేసు మేరకు పోలీసులు చట్ట రీత్యా చర్యలు తీసుకొని నలుగురిని రిమాండ్‌కు తరలించారు. ఈ ఆపరేషన్ లో ఎస్ ఐ శ్రీ యన్ రమేష్, యస్ ఐ టి అమర్ సింగ్, ఎన్. అరవింద్ కుమార్, హెచ్ సి 3669 బి అంజయ్య, హెచ్ సి 4510 పి శ్రీనివాస్, PC 4156 ఏ అర్జున్, PC 13165 పాల్గొన్నారు. ఈ వివరాలు బీబీనగర్ పోలీసులు, SHOయం ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## ఇందిరా మహిళా డైయిరీనా చిరకాల వాంఛ

(మొదటి పేజీ తరువాయి)..



భావన ఉండవచ్చని, అయితే అందుకోసం మీరు కూలి పనులకు వెళ్లినప్పటికిని గేదెలకు దానా గడ్డి సరఫరా చేయడం కోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, వారే వచ్చి సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం ఉపాధి కల్పిస్తున్న యువతకు ట్రాలీ ఆటోలు కూడా ఇప్పిస్తామన్నారు. ప్రతి మండలాన్ని మూడు భాగాలుగా విభజించి, ప్రతి 10 గ్రామాలను యూనిట్ గా ఏర్పాటు చేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా భూమి లేకున్నా కూడా గేదెలను మంజూరు చేస్తామని అన్నారు. భూమి ఉన్న నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా వారి పొలాలలో గడ్డిని పెంచిపించి గడ్డిని కూడా సరఫరా చేస్తామన్నారు. ప్రతి నెల గేదెలను వాటి ఆరోగ్యాన్ని పరీక్షించడం కోసం డాక్టర్లు వస్తారని అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. డాక్టర్లు గేదెల ఆరోగ్యాన్ని పరీక్షించడంతోపాటు గేద ఆరోగ్యం ఎలా ఉంది అనే రిపోర్టు కూడా రూపొందిస్తారని ఎన్ని లీటర్ల పాలు ఇస్తున్నాయని గుర్తిస్తారన్నారు. అదేవిధంగా ప్రతి గేదెకు సంబంధించి హెల్త్ కార్డును అందజేస్తామన్నారు. ప్రతి లబ్ధిదారుడు పాల ఉత్పత్తులు పెంచేలా చూడాలని కనీసం 10 లీటర్లకు పైగా రోజు విక్రయించుకునేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోనకల్లు మండలంలోని ఇందిరా మహిళా శక్తి పాల పరిశ్రమను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమను అమూల్, విజయ డైరీ, హెరిటేజ్ పరిశ్రమల మాదిరిగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడి పాల ఉత్పత్తులు దేశవ్యాప్తంగా అమ్మేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. పాల ఉత్పత్తులను పెంచడం ద్వారా మదిర నియోజకవర్గ మహిళలు 1000 కోట్లు సంపాదించేలా చర్యలు తీసుకుంటామని ఈ విధంగా 5 ఏళ్లలో 5000 కోట్లు సంపాదించాలని ఆకాంక్షించారు. ఇందుకు రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం లో ప్రాథమిక పునాది పడిందని అన్నారు. ఈ ఏడాది 20 వేల మంది మహిళలకు గేదలను పంపిణీ చేస్తామని వచ్చే ఏడాది మరో 20 వేల మందికి, ఆ తర్వాత మిగిలిన 20వేల మందికి గేదెలను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ ఒక ఆశయం తో మధిర నియోజకవర్గంలో చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీ విజయవంతానికి దిశానిర్దేశం చేస్తున్నార న్నారు. పశుసంవర్ధక, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలు కలిసికట్టుగా ప్రాజెక్టును విజయవంతం చేయాలన్నారు. గేదెల కొనుగోలు, పశుగ్రాసం, సంరక్షణ అన్నిటికీ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామన్నారు. గేదెలు లబ్దిదారుల సమక్షంలో, లబ్దిదారు ఆమోదంతో ఎలాంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఇన్సూరెన్స్, ఆరోగ్య సమస్యలు పరిష్కరానికి చర్యలు చేపట్టామన్నారు. ఎక్కడ ఎక్కువ రేట్ వస్తే, అక్కడే పాలు అమ్ముకోవాలన్నారు. బిఎ%శీ%సివి ల ఏర్పాటుకు 2.20 కోట్లు మంజూరుచేసినట్లు, బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్లు అన్ని మండలాల్లో ఏర్పాటుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.




# జాతీయ భద్రత పత్రాల లీక్..!

- అమెరికాలో భారత సంతతి రక్షణ వ్యూహకర్త యాష్లీ టెల్లిస్ అరెస్ట్..!

న్యూఢిల్లీ :

అమెరికాలో భారత సంతతికి చెందిన విదేశాంగ విధాన నిపుణుడు, రక్షణ వ్యూహకర్త యాష్లీ జె టెల్లిస్ అరెస్ట్ అయ్యారు. జాతీయ భద్రతకు సంబం ధించిన పత్రాల కేసులో ఫెడరల్ అధికారులు ఆయ నను అరెస్టు చేశారు. రహస్య పత్రాలను చట్టవిరుద్ధంగా వద్ద ఉంచుకున్నారన్న ఆరోపణలు అదుపులోకి తీసుకున్నట్లుగా వర్జీనియా ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ యూఎస్ అటార్నీ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. 64 ఏళ్ల ఆష్లే టెల్లిస్, వర్జీనియాలోని వియన్నాలోని తన ఇంట్లో దొరికిన వెయ్యి పేజీలకు పైగా అత్యంత రహస్య, రహస్య పత్రాలతో సహా జాతీయ రక్షణ సమాచారాన్ని చట్టవిరుద్ధంగా దాచుకున్నాడని అటార్నీ కార్యాలయం పేర్కొంది. ఆయన అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ. బుష్ ఆధ్వర్యంలో జాతీయ భద్రతా మండలిలో పనిచేశారు. ఎఫ్‌బీఐ అఫిడవిట్‌లో స్టేట్ డిపార్ట్‌మెం ట్‌కు సలహాదారుగా, పెంటగాన్ ఆఫీస్ ఆఫ్ నెట్ అసెస్‌మెంట్‌తో కాంట్రాక్టర్‌గా జాబితా



అయ్యారు. ఆయన వాషింగ్టన్ థింక్ ట్యాంక్ అయిన కార్నెగీ ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్‌లో సీనియర్ ఫెలో కూడా. టాటా చైర్ ఫర్ స్ట్రాటజిక్ అఫైర్స్‌గా యాష్లీ టెల్లిస్ సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ రహస్య మెటీరియల్ నిర్వహణపై ఫెడరల్ దర్యాప్తు జరిపిన అనంతరం.. గత వారాంతంలో టెల్లిస్‌ను అరెస్ట్ చేసినట్లు ఫెడరల్ అధికారులు పేర్కొన్నారు. రక్షణ సంబంధిత పత్రాలను అనధికారికంగా కలిగి ఉండటాన్ని నిషేధించే 18 యూఎస్సీ 793(e) చట్టాన్ని ఆయన ఉల్లంఘించారంటూ అభియోగాలు మోపారు. ఈ కేసులో మరో కీలక కోణం వెలుగులోకి వచ్చింది. టెల్లిస్ సురక్షిత ప్రాంతాల నుంచి రహస్య పత్రాలను తొలగించారనే ఆరోపణలతో పాటు, చైనా అధికారులతో సమావేశమయ్యారనే విషయంపై కూడా దర్యాప్తు అధికారులు దృష్టి సారించారు. టెల్లిస్ అరెస్ట్‌పై యూఎస్ అటార్నీ లిండ్సే హల్లిగాన్ స్పందించారు. ఈ ఆరోపణల్లోని ప్రవర్తన పౌరుల భద్రతకు తీవ్రమైన ముప్పును కలిగిస్తుందని పేర్కొన్నారు. టెల్లిస్ ముంబయిలో జన్మించారు. సెయింట్ జేవియర్స్ కళాశాలలో చదువుకున్నారు. చికాగో విశ్వవిద్యాలయం నుంచి పొలిటికల్ సైన్స్‌లో ఎంఏ పట్టా అందుకున్నారు. ఈ కేసులో టెల్లిస్‌పై మోపిన అభియోగాల్లో నేరం రుజువైతే.. పదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు 2.50లక్షల డాలర్ల జరిమానా విధించే అవకాశం ఉంది. అలాగే, స్వాధీనం చేసుకున్న మెటీరియల్‌ను ప్రభుత్వం జప్తు చేసే అవకాశం సైతం ఉంది. అయితే, ప్రస్తుతం ఇవి కేవలం ఆరోపణలు మాత్రమేనని, కోర్టులో నేరంరుజువయ్యే వరకు టెల్లిస్‌ను నిర్దోషిగానేపరిగణించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# రసవత్తరంగా బీహార్ అసెంబ్లీ ఎన్నికలు

### మొత్తం 32 నియోజకవర్గాల్లో (AIMIM) పోటీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రసవ త్తరంగా మారాయి. థర్డ్ ఫ్రంట్‌గా రంగంలోకి దిగింది. అఖిల భారత మజ్లిస్-ఇ-ఇత్తెహా దుల్ ముస్లిమీన్ (AIMIM) మొత్తం 32 నియోజక వర్గాల్లో పోటీ చేయనుంది. ఆయా నియోజకవర్గాల జాబితాను కూడా విడుదల చేసింది. ఇందులో అయిదు చోట్ల పోటీ చేసే అభ్యర్థుల పేర్లు కూడా ఉన్నాయి. దశలవారీగా మిగిలిన అభ్యర్థుల పేర్లను విడుదల చేయ నుంది. మొత్తం 16 జిల్లాల్లో 32 నియోజకవర్గాలతో కూడిన జాబితా ఇది. థర్డ్ ఫ్రంట్‌గా ఎన్నికల బరిలో దిగడం.. ముస్లింల ఓటు బ్యాంక్ భారీగా చీలుతుందనే అం చనాలు ఉన్నాయి. ఇది.. రాష్ట్రీయ జనతాదళ్- కాంగ్రెస్ మహా కూటమిని దెబ్బ కొట్టొచ్చని అభిప్రాయప డుతున్నా రు. ఈ జాబితాలో- ముస్లింల ప్రాబల్యం అధికంగా ఉండే నియోజకవర్గాలు అధి కంగా ఉన్నాయి. మెజారిటీ స్థానాల్లో మహాకూటమికి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉండటం ప్రాధాన్యతను సంతరించు కుంది. వారి గెలుపోటములను ఎంఐఎం తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశాలు లేకపోలేదు. ఈ పరిస్థి తుల మధ్య ఎంఐఎం అధినేత, హైదరాబాద్ లోక్ సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ సంచలన ప్రకటన చేశారు. బీహార్ రాజ కీయాల్లో కొత్తగా థర్డ్ ఫ్రంట్ ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆజాద్ సమా జ్ పార్టీ, అప్నీ జనతా పార్టీతో కలిసి గ్రాండ్ డెమో క్రటిక్ అలయన్స్ పేరుతో ఎన్నికల బరిలోకి దిగిన ట్లు చెప్పారు. ఎన్డీఏ, ఇండియా బ్లాక్ కు ప్రత్యామ్నా య రాజకీయ శక్తిగా ఎదుగుతా మని ధీమా వ్యక్తం చేశారు. మహాకూటమిలోకి చేరడానికి ఎంఐఎంకు ఆహ్వానం లభించని విషయం తెలిసిందే. దీంతో ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్‌కు చెందిన 'ఆజాద్ సమాజ్ పార్టీ', స్వామి ప్రసాద్ మౌర్యకు చెందిన 'అప్నీ జనతా పార్టీ'తో జతకట్టారు. కిషన్‌గంజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



ఎంఐఎం బీహార్ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ మాట్లాడారు. కూటమి సీట్ల పంపకాలపై స్పష్టత ఇచ్చారు. ఎంఐఎం- 35, ఆజాద్ సమాజ్ పార్టీ- 25, అప్నీ జనతా పార్టీ- నాలుగు స్థానాల్లో పోటీ చేస్తాయని తెలిపారు. మున్ముందు మరిన్ని సీట్ల సర్దుబాటు జరిగే అవకాశం ఉందని, అఖ్తరుల్ ఇమాన్ తెలిపారు. గురువారం సాయంత్రంలోగా తమ అభ్యర్థుల పేర్లను ప్రకటించనున్నట్లు చెప్పారు. 17న నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ కావడంతో, పార్టీ అంతర్గత సమావేశాల అనంతరం ఒకేసారి అభ్యర్థుల పేర్లను వెల్లడిస్తామని అన్నారు. హంగ్ అసెంబ్లీ అంటూ ఏర్పడితే ఏ కూటమికి కూడా మద్దతు ఇవ్వకూడదని ప్రాథమికంగా నిర్ణయించామని వివరించారు.


TIMES OF VARTHA (20-10-2025)_times of varha main (13-2).qxd 10/20/2025 7:07 AM Page 7



# 'పెద్ది' ఆన్ టైం.. గ్యారెంటీ ఇచ్చారుగా



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రమే "పెద్ది" కోసం అందరికీ తెలిసిందే. మెగా అభిమానులు ఆసక్తిగా మంచి అంచనాలు ఈ సినిమా పట్ల పెట్టుకోగా ఈ సినిమా షూటింగ్ ని మేకర్స్ శరవేగంగా జరుపుతున్నారు. అయితే ఈ చిత్రం రిలీజ్ ని మేకర్స్ వచ్చే ఏడాది మార్చ్ 27న రామ్ చరణ్ పుట్టినరోజుకు ప్లాన్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే.అయితే ఈ చిత్రం రిలీజ్ విషయంలో ఎలాంటి మార్పు ఉండదని మైత్రి మూవీ మేకర్స్ కన్ఫర్మ్ చేసేసారు. ఈ చిత్రం ఆన్ టైం ఉంటుంది అని కన్ఫర్మ్ చేసేసారు. సో పెద్ది రిలీజ్ విషయంలో అభిమానులకి ఎలాంటి డౌట్ అక్కర్లేదు అని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా మైత్రితో పాటు వృద్ధి సినిమాస్ నిర్మాణం వహిస్తున్నారు.




# మంచు లక్ష్మి క్రైమ్ థ్రిల్లర్ 'దక్ష' ఓటిటి రిలీజ్ డేట్ లాక్!

మంచు లక్ష్మి రీసెంట్ గా నటించిన చిత్రాల్లో ఒకటే "దక్ష". మంచు లక్ష్మి సహా చిత్ర శుక్ల కూడా ప్రధాన పాత్రలో ఈ సినిమాలో నటించగా మంచు మోహన్ బాబు ఇంకా సముద్రఖని లాంటి వెర్సటైల్ నటులు నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ఇటీవల థియేటర్స్ లో రిలీజ్ అయ్యింది. అయితే ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు కానీ ఇపుడు ఓటిటి రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది.మరి ఈ సినిమా ఓటిటి హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకోగా అందులో ఈ అక్టోబర్ 17 నుంచి అందుబాటులోకి వస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. దీనితో దక్ష చిత్రాన్ని అప్పుడు మిస్ అయ్యి చూడాలి అనుకునేవారు ఓటిటిలో ఆరోజు వరకు ఆగాలి. ఇక ఈ చిత్రానికి మంచు వారి చాలా సినిమాలకే సంగీతం అందించిన అచ్చు సంగీతం అందించగా మంచు మోహన్ బాబు, మంచు లక్ష్మి నిర్మాణం వహించారు.

# దీపావళికి కూడా పెద్ది ఎదురుచూపులు తప్పవా..?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ 'మూవీ పెద్ది' కోసం ప్రేక్షకులు ఏ రేంజ్‌లో వెయిట్ చేస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్ట్ చేస్తుండటంతో ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.ఇక ఈ సినిమా నుంచి దీపావళి పండుగకు ఓ సర్‌ప్రైజ్ వస్తుందని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే, ఈ సర్‌ప్రైజ్‌ను మేకర్స్ వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమాలోని ఓ సూపర్ పాటను దీపావళి కానుకగా రిలీజ్ చేయాలని మేకర్స్ భావించారు. కానీ, ఇంకా ఫైనల్ ఔట్‌పుట్ రాకపోవడంతో ఈ పాట రిలీజ్‌ను వాయిదా వేశారట.ఇక ఈ సినిమాలో అందాల భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# గ్లోబల్ రికార్డు బ్రేక్ చేసిన 'ఓజి' పవన్ ఫ్యాన్స్!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన అవైటెడ్ చిత్రమే "ఓజి". ఈ సినిమాకి కావాల్సిన హైప్ ని మేకర్స్ బాగానే అందుకున్నారు. అయితే ఈ పర్టిక్యులర్ చిత్రం కోసం మేకర్స్ చేసిన వినూత్న ప్రయత్నాలు కూడా చాలానే ఉన్నాయి.అలా వన్స్ మోర్.ఐఓ అనే సరికొత్త ప్లాట్ ఫామ్ ని ఈ సినిమాతో కొలాబరేషన్ అయ్యి రిజిస్ట్రేషన్ ఓపెన్ చేస్తే కేవలం 48 గం టల్లోనే ఏకంగా 1 మిలియన్ కి పైగా యూజర్స్ 60 దేశాల నుంచి రిజి స్టర్ అయ్యారట. దీనితో ఒక ఇండిపెండెంట్ ప్లాట్ ఫామ్ కి ఈ రేంజ్ లో రెస్పాన్స్ రావడం అనేది గ్లోబల్ రికార్డు అని ఇపుడు తెలుస్తుం ది.అలాగే ఇది చాట్ జిపిటి ఇంకా టిక్ టాక్ సహా ఇన్స్టాగ్రామ్ లాంటి పాపులర్ ప్లాట్ ఫామ్స్ కి వచ్చిన కంటే ఎక్కువే అట. ఇలా మొత్తానికి మాత్రం ఓజి పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ చూపించిన రెస్పాన్స్ కి గ్లోబల్ రికార్డు వచ్చి పడింది అని చెప్పాలి. మరి ఇటీవల ఓజి సినిమాపై పలు కామిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయిగా అవి ఈ ప్లాట్ ఫామ్ నుంచి వచ్చినవే. మొత్తానికి సుజీత్ అండ్ టీం అనుకున్న విజన్ గట్టిగానే వర్కౌట్ అయ్యిందని చెప్పవచ్చు.



# సాయి తేజ్ ఉగ్రరూపం..

## నెక్స్ట్ లెవెల్ విజువల్స్, టేకింగ్!

మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు రోహిత్ కేపి తెరకెక్కిస్తున్న అవైటెడ్ భారీ చిత్రమే "సంబరాల ఏటి గట్టు". అనౌన్సమెంట్ నుంచే సాలిడ్ హైప్ సొంతం చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ నేడు సాయి తేజ్ పుట్టినరోజు కానుకగా విడుదల చేసిన సాలిడ్ గ్లింప్స్ ఇప్పుడు అదిరే లెవెల్లో ఉందని చెప్పాలి.మరి ఈ సినిమా గ్లింప్స్ లో మాత్రం సాయి తేజ్ తన ఉగ్రరూపం చూపించాడని చెప్పాలి. బీస్ట్ మోడ్ లో దర్శకుడు అతన్ని ప్రెజెంట్ చేస్తే తనపై చూపించిన ప్రతీ షాట్ తాలూకా టేకింగ్ మాత్రం నెక్స్ట్ లెవెల్లో ఉందని చెప్పి తీరాలి. అంతే కాకుండా సినిమాకి పెట్టిన ఖర్చు కూడా భారీ విజువల్స్ తో సాలిడ్ గా కనిపిస్తుంది.దీనితో ఈ గ్లింప్స్ తో మాత్రం అంచనాలు మరింత ఎక్కువ అవ్వడమే కాకుండా సాయి తేజ్ నుంచి ఓ నెక్స్ట్ లెవెల్ ట్రీట్ ఇది అని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం అందించగా తన స్కోర్ కూడా ఇందులో అదిరింది. అలాగే ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ వారు నిర్మాణ విలువలు కూడా ఈ సినిమాలో గట్టిగానే కనిపిస్తున్నాయి.



# 'ది రాజా సాబ్'.. లవ్ హీట్ పెంచుతున్న థమన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ ఇంకా రిద్ధి కుమార్ లు హీరోయిన్స్ గా దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న అవైటెడ్ సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రమే "ది రాజా సాబ్". మరి ఈ సినిమా నుంచి డార్లింగ్ హీరో ప్రభాస్ పుట్టినరోజు కానుకగా సాలిడ్ ట్రీట్ లు రానున్న సంగతి తెలిసిందే. వాటిలో సినిమా ఫస్ట్ సింగిల్ కూడా ఒకటి. అయితే దీనిపై సంగీత దర్శకుడు థమన్ మాత్రం లవ్ హీట్ ని ఫ్యాన్స్ లో పెంచుతున్నాడు.అక్టోబర్ 23 మ్యూజికల్ ట్రీట్ పెరుగుతుంది అంటూ గ్రాఫ్ చూపిస్తూ ఫ్యాన్స్ ని మరింత ఎగ్జైట్ చేస్తున్నాడు. దీనితో ఫ్యాన్స్ థమన్ ఇచ్చిన ఆ ఫస్ట్ సింగిల్ కోసం మరింత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సంజయ్ దత్ పవర్ఫుల్ రోల్ చేస్తుండగా ప్రభాస్ కూడా డ్యూయల్ షేడ్స్ లో మెస్మరైజ్ చేయనున్నాడు. ఇక దీనితో పాటుగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 9న పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కి రాబోతుంది.

# జోహార్ కప్ హాకీ టోర్నీ.. చేతులు కలిపిన భారత్-పాక్ ప్లేయర్లు..!

గత కొంతకాలంగా భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన విషయం తెలిసిందే. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పరిస్థితులు మరింత దిగజారిన విషయం తెలిసిందే. ఈ ప్రభావం భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచులపై కనిపించింది. మ్యాచ్ ఇరుదేశాల ఆటగాళ్లు కరచాలనం చేయని విషయం తెలిసిందే. ఈ అంశంలో వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. తాజాగా భారత్-పాకిస్తాన్ మధ్య సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ హాకీ టోర్నీలో ఆసక్తికర ఘటన చోటు చేసుకున్నది. మంగళవారం జూనియర్ హాకీ మ్యాచ్‌కు ముందు రెండు దేశాల జాతీయ గీతాలు ఆలపించారు. ఆ తర్వాత ఇరుదేశాల ఆటగాళ్లు హై-ఫైవ్ చేశారు. మ్యాచ్ 3-3తో డ్రాగా ముగిసింది. ఆ తర్వాత, రెండు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేస్తున్నట్లు కనిపించింది.కొన్ని వారాల కిందట జరిగిన ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో రెండు దేశాల ఆటగాళ్ల మధ్య అలాంటి దృశ్యం కనిపించని విషయం తెలిసిందే. ఆసియా కప్ క్రికెట్‌లో భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ సమయంలో భారత జట్టు పాకిస్తాన్‌తో కరచాలనం చేయడానికి



నిరాకరించింది. ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితుల కుటుంబాలకు గౌరవం ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ పేర్కొంది. ఫైనల్‌లో భారతదేశం పాకిస్తాన్‌ను ఓడించి ట్రోఫీని గెలుచుకుంది. ఆ సమయంలో పాక్ హోంమంత్రిగా ఉన్న ఏసీసీ చైర్మన్ మోహ్సిన్ నఖ్వీ నుంచి సైతం ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించింది.ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌తో మ్యాచులు ఆడకూడదని సైతం డిమాండ్లు వచ్చిన విషయం తెలిసిందే. ఆసియా కప్ తర్వాత, సూర్యకుమార్ యాదవ్‌ను పాకిస్తాన్ జట్టుతో కరచాలనం చేయకూడదనే విధానం భవిష్యత్తులో కొనసాగుతుందా? అని ప్రశ్నించగా.. బ్యాలెన్స్‌గా సమాధానం ఇచ్చాడు. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో తనకు తెలియదని.. తాము ఇంటర్నేషనల్ టోర్నీలో మాత్రమే పాక్‌తో ఆడుతామని.. మళ్లీ ఆ అవకాశం ఎప్పుడు వస్తుందో చూద్దామని.. ప్రస్తుతం ఆ క్షణాలను ఆస్వాదించాలనుకుంటున్నామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం టీం ఇండియా క్రీడా స్ఫూర్తికి, జాతీయ గౌరవానికి మధ్య సమతుల్యతను కొనసాగించాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేసింది.సుల్తాన్ ఆఫ్ జోహెూర్ కప్ హాకీ టోర్నమెంట్‌లో భిన్నమైన వాతావరణం ఉంది. మ్యాచ్‌కు ముందు, పాకిస్తాన్ హాకీ సమాఖ్య (%ూఎఖీ%) తన ఆటగాళ్లను భారత ఆటగాళ్లతో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితిని, ఘర్షణల జోలికి వెళ్లకూడదని.. కేవలం ఆటపై మాత్రమే దృష్టి పెట్టాలని ఆదేశించింది. ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ భారత ఆటగాళ్లు కరచాలనం చేయకపోతే, దాన్ని విస్మరించి ముందుకు సాగాలని ఆటగాళ్లు మానసికంగా సిద్ధంగా ఉన్నారన్నారు. ఎలాంటి భావోద్వేగ ప్రతిచర్యలు, సంజ్ఞలను చేయొద్దని సూచించామన్నారు. అయితే, మైదానంలో దీనికి విరుద్ధంగా సీన్ కనిపించిందన్నారు. ఇరుదేశాల ఆటగాళ్లు మ్యాచ్‌కు ముందు, తరువాత పరస్పర గౌరవాన్ని ఇచ్చి పుచ్చుకున్నారు. భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన ఈ హాకీ మ్యాచ్ 3-3తో ఉత్కంఠభరితంగా డ్రా కావడమే కాకుండా.. క్రీడా స్ఫూర్తికి ఉదాహరణగా నిలిచిందని పలువురు పేర్కొంటున్నారు.